ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.23.08.2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు 375 కోట్ల రూపాయలు విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ నిధులతో మూసీ నదికి పునరుజ్జీవం కల్పించనున్నారు.
2. యూరియా నిల్వలు, సరఫరా విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కలెక్టర్లు దృష్టిపెట్టాలని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను కోరారు.
3. సీపిఐ అగ్రనేత, మాజీ పార్లమెంట్ సభ్యుడు సురవరం సుధాకర్ రెడ్డి గత రాత్రి హైదరాబాద్ లో మరణించారు.ఆయన భౌతిక కాయాన్నిరేపు ఉదయం హైదరాబాద్ లోని సిపిఐ కార్యాలయంలో అభిమానుల సందర్శనార్థం ఉంచుతారు.
4. దేశ వ్యాప్తంగా ఈరోజు రెండవ జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

-------------------

**మూసీ రివర్ ఫ్రంట్....**

మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు 375 కోట్ల రూపాయలు విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ నిధులతో మూసీ నదికి పునరుజ్జీవం కల్పించనున్నారు. స్వచ్ఛమైన నీరు ప్రవహించేలా చేయనున్నారు. పర్యాటకంగాను ఈ

ప్రాంతాన్ని అభివృద్ధి చేయనున్నారు. మూసీ నదిని ప్రక్షాళన చేయడాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సంగతి తెలిసిందే.

**డెస్క్**

------------------------

**యూరియా-మంత్రి పొన్నం రివ్యూ**

యూరియా నిల్వలు, సరఫరాల విషయం లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కలెక్టర్ లు దృష్టి సారించాలని రాష్ట్ర రవాణ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. సిద్దిపేట, కరీంనగర్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ ఉదయం ఫోన్లో మాట్లాడుతూ యూరియా నిలువలు, సరఫరాల విషయం రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు దృష్టి సారించాలని సూచించారు. మండలాల వారిగా ప్రతిరోజు యూరియా పంపిణీపై నివేదిక అందజేయాలని మంత్రిఆదేశించారు.

**పిటిసి, కరీంనగర్**

---------------------

**CPI LEADER-DEMISE**

సీపీఐ అగ్రనేత సురవరం సుధాకరరెడ్డి గత రాత్రి హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో కన్నుమూశారు. ఆయన వయసు 83 సంవత్సరాలు. ఆయన నల్లగొండ లోక్ సభ స్థానం నుంచి 1998, 2004 ఎన్నికల్లో గెలిచారు. 2012-19 మధ్య కాలంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. మహబూబ్ నగర్ లో జన్మించిన సుధాకరరెడ్డి రాజకీయ ప్రస్థానం కర్నూల్ లో విద్యార్థి నాయకుడిగా ప్రారంభమైంది. సీపీఐలో దిగువ స్థాయి నుంచి క్రమంగా ఎదుగుతూ ఏడేళ్ల పాటు జాతీయ స్థాయిలో పార్టీకి నాయకత్వం వహించారు. సుధాకరరెడ్డి

మృతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, శాసన మండలి ఛైర్మన్ గుతితా సుఖేందర్ రెడ్డి, తదితరులు దిగ్భ్రాంతి, సంతాపం తెలిపారు.

సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సంతాపం తెలిపారు. నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం తన జీవితకాలం ఆయన కృషి చేశారని మంత్రి గుర్తు చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సురవరం భౌతిక కాయాన్ని అభిమానుల సందర్శనార్థం రేపు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు హిమాయత్‌నగర్‌లోని సీపీఐ కార్యాలయంలో ఉంచనున్నారు. అనంతరం పార్థివ దేహాన్ని గాంధీ ఆస్పత్రికి అప్పగించనున్నారు. సురవరం నేత్రాలను కుటుంబ సభ్యులు ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి అందజేశారు.

**డెస్క్, పీటీసీ, నల్గొండ, సంగారెడ్డి**

---------------------

**హైడ్రా.....**

హైడ్రాపై ప్రజలకు మరింత స్పష్టత రావాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు .హైదరాబాద్ లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హైడ్రా .. ఒకటి రెండేళ్లకు పరిమితం కాదని. వందేళ్ల ప్రణాళికతో ముందుకు వెళ్తోందని అన్నారు. ప్రస్తుతం ఆరు చెరువులు అభివృద్ధి చేస్తున్నామన్నారు. నాలాలను నోటిపై చేస్తున్నామని రంగనాథ్ తెలిపారు.

**డెస్క్**

-------------------------

**NATIONAL SPACE DAY**

దేశ వ్యాప్తంగా ఈరోజు రెండవ జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. 2023 ఆగస్టు 23న చంద్రయాన్-3 మిషన్ ద్వారా విక్రమ్ ల్యాండర్ విజయవంతంగా చంద్రుడిపై దిగి, ప్రజ్ఞాన్ రోవర్ ను మోహరించిన సందర్భంగా ఈ దినోత్సవం జరుపుకుంటున్నారు.

**NSD**

----------------------

**SPACE DAY-KADIAM KAVYA**

విద్యార్థులు కూడా శాస్త్ర సాంకేతికపై ఆసక్తి పెంచుకుని, కృషి, క్రమశిక్షణతో చదువుకుంటే భవిష్యత్తులో శాస్త్రవేత్తలు, పరిశోధకులు, అంతరిక్షయాత్రికులుగా నిలువగలరని వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య పేర్కొన్నారు. జాతీయ స్పేస్ డే సందర్భంగా ఈరోజు వరంగల్ మామునూరు లోని జవహర్ నవోదయ పాఠశాలలో ఏర్పాటు చేసిన వేడుకలో డాక్టర్ కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**పిటిసి, వరంగల్**

----------------------------

**SPACE DAY:**

అంతరిక్ష రంగం విద్యార్థులకు విశేషమైన అవకాశాలు కల్పిస్తుందని, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత, రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ప్రభుత్వ పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు తాడూరి సంపత్ కుమార్ చెప్పారు. అంతరిక్షదినోత్సవం సందర్భంగా ఆకాశవాణితో మాట్లాడుతూ ఆయన.....

**SOUND BYTE తాడూరి సంపత్ కుమార్,**

**PTC, Rajanna sirisilla**

---------------------

**PONNAM TOUR:**

హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈరోజు హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక పూజలు చేశారు.. అమ్మవారి ఆలయం వద్దకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని దేవాలయ అధికారులను ఆదేశించారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. 17 కోట్లరూపాయల వ్యయంతో ఎల్లమ్మ చెరువు ఆధునీకరణ, సుందరీకరణ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. రైతాంగానికి వెన్నెముక గా ఉపయోగపడే గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేస్తామని తెలిపారు.

**(సౌండ్ బైట్ : మంత్రి పొన్నం ప్రభాకర్)**

**పీటీసీ - సిద్దిపేట**

-----------------------

**మంత్రి సీతక్క**

ములుగు జిల్లా కేంద్రం బండారుపల్లిలో 29 లక్షల నిధులతో అంతర్గత సి.సి.రోడ్లు నిర్మాణ పనులకు ఈరోజు రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ....

**S/B SEETHAKKA**

**PTC- Mulugu**

----------------------------

**ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ:**

కొత్తగూడెంలోని మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రపంచానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

కొత్తగూడెం మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ నిర్మాణ ప్లాన్ ను వైస్ ఛాన్సలర్ యోగితారాణా, ఇతర అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.

**పిటిసి, భద్రాద్రి కొత్తగూడెం**

----------------------------

**గిరిజన సంక్షేమం:**

ఆసిఫాబాద్ జిల్లాలో అర్హులైన గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని మిషన్ మెటా జోనల్ మేనేజర్ కృష్ణవేణి సూచించారు. కలెక్టరేట్లో జన జాతీయ గ్రామీణ ఉత్సవ్ అభియాన్ ఆది కర్మయోగి మిషన్ లో భాగంగా చేపట్టిన శిక్షణ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. అర్హులైన గిరిజనులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. బ్లాక్ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు ఇచ్చే ధ్రువీకరణ పత్రాలు కలెక్టర్ వెంకటేష్ దోత్రే చేతుల మీదుగా అందజేశారు.

**పిటిసి, ఆసిఫాబాద్**

--------------------------------

**గోదావరి వరద నీటిమట్టం:**

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 39 అడుగులకు తగ్గింది. దీంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. గోదావరి నది ప్రవాహం ద్వారా సుమారు ఏడున్నర లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతోంది.

**పిటిసి, భద్రాచలం**

--------------------------

**ఎగువమానేరు....**

రాజన్న సిరిసిల్ల జిల్లా  గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు ప్రవాహం పరవళ్లు తొక్కుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాలతో వాగుల నుంచి వరద నీరు

వస్తుండడంతో జలాశయం మత్తడి దూకుతోం ది. మానేరు ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో 2202 క్యూసె క్కు లుగా  కొనసాగుతోందని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు.కాగా ఎగువ మానేరు నీటి ప్రవాహాన్ని  చూసేందుకు, ఈ ప్రాంత ప్రజలతోపాటు పర్యటకులు భారీగా తరలివస్తున్నారు

**పిటిసి, రాజన్నసిరిసిల్ల**

--------------------------

**పోలాల అమావాస్య:**

రైతులకు ముఖ్యమైన పోలాల అమావాస్య పండగ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారు.ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా రైతుల పొలం పనులు పూర్తయిన నేపథ్యంలో ఎడ్లను ప్రత్యేకంగా అలంకరించి ఆలయాల వద్దకు తీసుకువెళ్తున్నారు. ఈరోజు సాయంత్రం అందంగా అలంకరించిన ఎడ్లతో భారీ ర్యాలీ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ర్యాలీలో జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి పెద్ద ఎత్తున ఎద్దులు పాల్గొంటాయి.

**పిటిసి, ఆసిఫాబాద్**

-------------------------

**సైలెన్సర్ల ధ్వంసం**

అధిక శబ్దం కలిగిస్తూ శబ్దకాలుష్యానికి కారణమౌతున్న 50 ద్విచక్ర వాహనాల మాడిఫైడ్ సైలెన్సర్లను ఆసిఫాబాద్ జిల్లా పోలీసులు ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పి చిత్తరంజన్ మాట్లాడుతూ సైలెన్సర్లు మార్పిడి చేసి ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**పిటిసి, ఆసిఫాబాద్**

-------------------------

**లక్కీడ్రాలపై నిషేధం:**

రానున్న గణేష్ ఉత్సవాల్లో లక్కీ డ్రా లాటరీ లాంటి అక్రమ కార్యక్రమాలు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**పిటిసి, ఆసిఫాబాద్**

--------------------

**పర్యావరణం:**

పర్యావరణ హితాన్ని దృష్టిలో ఉంచుకొని మట్టి వినాయక ప్రతిమలను నెలకొల్పాలని హెచ్ఎండీఏ ప్రజలకు సూచించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 34 కేంద్రాల వద్ద రేపటి నుంచి 8 అంగుళాల ఎత్తు గల ప్రతిమలను అందచేస్తామని హెచ్ఎం డీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు.

**డెస్క్**

---------------------------

**Health Posts:**

రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో 1 వెయ్యి,623 వైద్యుల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది.

**డెస్క్**

--------------------

**గణేశ్ మండపాలు –జాగ్రత్తలు**

వినాయక మండపాల వద్ద నిర్వాహ కులుతగు జాగ్రత్తలు తీసుకోవాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్ని మా పక అధికారి శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గణేష్ నవరాత్రుల సందర్భంగా విద్యుత్ తీగల విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

**పిటిసి,రాజన్నసిరిసిల్ల**

---------------------------------

**క్రీడలు-జనగామ:**

ప్రతీ ఒక్కరు క్రీడల్లో భాగస్వామ్యం కావాలని జనగామజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. జనగామలోని ధర్మకంచ మినీ స్టేడియంలో ఈరోజు ఈషా ఫౌండేషన్ నిర్వహించిన 17వ గ్రామోత్సవానికి కలెక్టర్ ముఖ్య అతిధి గా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు.

**పిటిసి, జనగామ**

------------------------

**రాస్తారోకో...**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం రుద్రవెల్లి వద్ద మూసీ నదిపై వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి నాయకులు, కార్యకర్తలు ఈ రోజు రాస్తారోకో నిర్వహించారు. వంతెన పనులు ఆలస్యం కావడంతో బీబీనగర్ – భూదాన్ పోచంపల్లి మండలాల మధ్య రాకపోకలు తీవ్రంగా అంతరాయం కలుగుతున్నాయన్నారు.

**పిటిసి, యాదాద్రి భువనగిరి**

------------------------------